



అవతల గదిలో గోలగా మాట్లాడుకోవడం వినిపించింది

రఘు, అతడి స్నేహితులు వచ్చినట్టుంది పని చేసుకొంటూనే ఓ చెవివాళ్ళ సంభాషణ మీద వుంచాను నిరుద్యోగ సమస్యమీద, పదవుల్లోవున్న రాజకీయ నాయకుల కుత్సితత్వాలమీద అక్కసు వెళ్ళగక్కుతున్నారు రఘు మామరిది రెండు సంవత్సరాల క్రితం బి ఏ పాస య్యా ఉద్యోగప్రయత్నంలో విఫలుడౌతున్నాడు అతనితో ఇప్పుడు మాట్లాడుతున్న అతని స్నేహితులూ అదే అవస్థలో వున్నారు

గిన్నెలు కడిగి బోర్లించి తడిచేతులు పమిటకు తుడుచుకుంటూ వాళ్ళు మాట్లాడుకొంటున్న గది గుమ్మలోకి వచ్చి నిలబడ్డాను మా రఘుకాక మరో ముగ్గురు యువకులు-రఘు స్నేహితులు కూర్చుని ఉన్నారు వాళ్ళకు నాదగ్గర కావలసినంత చనువు వుంది

"నేను మీకొక ఉద్యోగం చూపగలను మీ నలుగురు నిరుద్యోగుల్లో ఎవరు ముందుకు వస్తారో రండి" అన్నాను నవ్వుతూ

ఆ మిత్ర చతుష్టయం నాకేసి వింతగా నేనేదో జోక్ వేస్తున్నట్టుగా చూశారు

"నువ్వు ఉద్యోగం చూపుతావా వదినా? నువ్వో గెజిటెడ్ ఆఫీసరువైనా కాదు

కనీసం భార్యవై నాకాదు ఉద్యోస్తురాలివి అసలేకాదు ఏదో—ఈ నాలుగు గోడల మధ్య కూర్చొని ఏవో నాలుగు వంటింటి కధలు వ్రాస్తున్నావు కొంపదీసి నీ కధలు కాపీ చేసిపెట్టమనవు గదా!"

వంటింటి కధలన్న మా రఘు కేసి గుర్రుగా చూశాను ఆడవాళ్ళ రచనల్ని వంటింటి కదలని గేలిచేయడం ఈరోజుల్లో అదో గొత్తెదాటులాంటి ఫాషన్ అయిపోయింది ఆడవాళ్ళ రచనల్లో పాకశాస్త్రం గురించి ఏమైనా వుంటుందా? వాళ్ళువంట చేస్తూ రాస్తారనా? వీళ్ళు ఆడవాళ్ళ రచనల్ని వంటింటి కధలని ఎందుకంటారో నాకు చచ్చినా అర్ధంకాదు! అయినా నేనిక్కడికి వచ్చినపని మరొకటి కనుక మా మరిదితో' ఈ విషయంమీద తగవేమీ పెట్టుకోదలచలేదు! ముఖాన్ని క్షణంలో ప్రశాంతంగా మార్చుకొని "కాదు" అన్నాను ఊరిస్తున్నట్టుగా

"ఇంకేమిటబ్బా నువ్వు చూపే ఉద్యోగం?!"

అందరి ముఖాలు నస్పెన్సుతో ఆశ నింపుకొని చూస్తున్నాయి

"మీ నలుగురిలో ఏ ముగ్గురు ఈ ఉద్యోగం వదలుకోడానికి సిద్ధపడతారో ముందు తేల్చుకోండి "

నలుగురూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకోటం మొదలు పెట్టారు తరువాత ఎవరికివారే ఆ ఉద్యోగం తమకే అత్యంత అవసరమైనదిగా చెప్పుకోసాగారు

"బాబీ! మా నాన్నగారు చిన్నప్పుడే పోయారు మాఅమ్మ కడుపు కాలు కట్టుకొని నన్ను బి ఏ చదివించింది ఆమె ఇప్పుడు జీవితపు చరమావస్థలో వుంది. ఆమెను ఈ వయసులో సుఖపెట్టాలని నేను ప్రతిక్షణం తహతహలాడి పోతున్నాను కాని ఏం చేయను? తొండం తెగ్గోసిన ఏనుగులావుంది నా పరిస్థితి "

"నేనే ఇంటికి పెద్దకొడుకుని! నేను చేతికందివస్తే నా తరువాత పిల్లలకి చదువులు, పెళ్ళిళ్ళు చేయగలనని మా నాన్న క్రిందా మీదాపడి బి ఏ చదివించాడు.కాని, ఈ నిరుద్యోగం సింహాన్ని బంధించిన బోనులా వుంది నాకు "

"ఈ ఇద్దరిని మించిన కష్టం నాదండీ! మా అక్కకు కట్నం డబ్బులు పూర్తిగా యివ్వలేదని, దాని అత్తగారు తన్ని తగలేశారు ఆ బెంగతో మా అమ్మ మంచం పట్టింది ఇంట్లో తిండికిలేక అక్కను అత్తగారింటికి పంపించలేక, అమ్మకు మందులు కొనలేక వుద్యోగం చూపని ఈ బి ఏ డిగ్రీని కాల్చనా, చీల్చనా అని ఆవేశపడి పోతుంటాను ఆ ఉద్యోగం నాకిస్తే మాకింత తిండి పెట్టినవారు అవుతారు మా అక్కకాపురం నిలబెట్టిన వారవుతారు ముఖ్యంగా మాఅమ్మకి ప్రాణదానం చేసినవారు అవుతారు "

నీ సంగతేమిటని నేను మారఘువైపు చూశాను అతడు అదోలా ఓసారి భుజాలు కదిలించి, "నాకు వీళ్ళుచెప్పిన కష్టాలేవీ లేవు నేను పోషించాల్సిన వాళ్ళు, ఆదుకోవాల్సిన వాళ్ళు ఎవరూలేరు ఉద్యోగం పురుషలక్షణం కాబట్టి, చదువుకు సార్థకత వుండాలి కాబట్టి నాకు నిరుద్యోగ సమస్య తీరాలి!" అన్నాడు గంభీరంగా

"మీలో మీరు మాట్లాడుకొని ఒకనిర్ణ



యానికి రండి ఆ ఉద్యోగం ఒక్కరికి మాత్రమే వస్తుంది."

మిత్రచతుష్టయం ముందు మాటల్లోకి, తరువాత వాదనలోకి దిగింది ఎవరికివారే ఆ వుద్యోగం తమకే కావాలని పట్టుపట్టారు ఆ వుద్యోగం తమకెంత ముఖ్యమైనదో గొంతు చించుకొని అరవసాగారు

"సైలెన్స్!" నేను బిగ్గరగా అరిచాను "మీరిప్పుడు ఎలా వున్నారో చెప్పనా?"

వాళ్ళు ఒక్కక్షణం నాకేసి అవాక్కై చూశారు

"పుల్లాకు కోసం కలబడే కుక్కల్లా!"

వాళ్ళ ముఖాలు ఒక్కసారిగా ఎర్రబడిపోయాయి

మా రఘు రోషంగా, "నువ్వేదో ఉద్యోగమంటూ ఆశపెట్టి మమ్మల్ని కుక్కల్ని, నక్కల్ని చేయటం మర్యాదగా లేదు" అన్నాడు

నేను కొంచెం ఆవేశపడినా గంభీరంగా మాట్లాడసాగాను "మీరు యువకులు చైతన్యానికి ప్రతినిధులు నదిలో వరదకూ మీలోపొంగే ఆవేశానికీ భేదంలేదు ఎక్కడైనా కాస్త అన్యాయం కనిపిస్తే మీ రక్తం ఉడుకెత్తిపోతుంది ఎక్కడైనా కాస్త స్వార్థం కనుపిస్తే దాన్ని యెంత మాత్రం సహించ లేనట్టుగా రంకెలు వేస్తారు బయట ఏవి అయితే వున్నాయని మీరు కుళ్ళుతున్నారో అవి మీలో లేవంటారా? మీలో స్వార్థం లేదా? అవినీతి లేదా?"

"అవి మాలో నువ్వు ఏంచూశావు?"

"మీ కష్టాలు ఏకరువు పెట్టడంలోనే ఆ వుద్యోగం ఎవరికివాళ్ళు కావాలనుకోవడంలోనే ఆస్వార్థపు బుద్ధి, అన్యాయపు బుద్ధి బయట పడుతున్నాయి ఒకరికోసం ఒకరు ఆ వుద్యోగం త్యాగం చేయాలని మీలో ఎవరైనా అనుకున్నారా?"

"ఇదంతా చూస్తే వుద్యోగం గిద్యోగం

ఏం లేదు మమ్మల్ని ఫూల్స్‌ని చేయాలని వచ్చినట్టున్నావు " రఘుముఖం కోపంతో కందగడ్డలా తయారైంది

"నేను మిమ్మల్ని ఫూల్స్‌ని చేయడం కోసం రాలేదు నిజంగానే మీలో ఒకరికి మాత్రం వుద్యోగం చూపుతాను "

మిత్రబృందం కొంచెం కుదుటపడింది

"ఇంతకీ ఆ ఉద్యోగం ఏమిటో, జీత మెంతో చెప్పలేదు " విశ్వం అనే అతడు నసిగినట్టుగా అడిగాడు

"సుమారుగా నెలకి వందరూపాయల దాకా పడుతుంది "

"అబ్బ! ఎంతపెద్ద ఉద్యోగం చూపు తున్నారు?" విరగబడి నవ్వసాగారు

"ఏం! ఒకరిమీదపడి తినేకంటే మీ తిండి మీకు వెళ్ళిపోతే చాలదా?"

"బాగుంది! మేం ఇన్ని కష్టాలుపడి బి ఏ చదివింది ఈ నూరు రూపాయల జీతం కోసమా?"

"ముందు, మీకిప్పుడు సంపాదన ముఖ్యంకాని పైసలూ, రూపాయలూ అనే లెక్కలుకాదు ముందు మీరు బ్రతకడం చూచుకొన్న తరువాత మీరు బ్రతికించా ల్సిన వాళ్ళసంగతి చూడాలి ఈ వంద రూపాయలకంటే ఎక్కువ జీతంవచ్చే వుద్యోగం వచ్చేట్టయితే నిరభ్యంతరంగా ఈ వుద్యోగం వదులుకోవచ్చు "

"ఇంతకీ వుద్యోగం ఎక్కడ—ఏమిటి వదినా?" రఘు కుతూహలమైన ప్రశ్న

"ఎక్కడోకాదు ఈ ఇంట్లోనే నేనే యిస్తాను వుద్యోగం."

శ్రోతల ముఖాలు సస్పెన్సుతో నిండి పోయాయి

"ముందు మీరు వందరూపాయల జీతా నికి ఒప్పుకున్నట్టేనా?"

"నువ్వు చెప్పినట్టు మాతిండి తిప్పలు వెళ్ళిపోతాయిగా? అవారాగా తిరిగేకంటే ఒకపని అంటూ ఏర్పడుతుంది "

"సరే ఆ వుద్యోగమేమిటో చెప్పే స్తున్నాను " ఊరిస్తున్నట్టుగా అన్నాను

ఊపిరి బిగబట్టుకుని చూస్తున్నారు వాళ్ళు

"ఎవరిపని వాళ్ళు చూచుకోవడంలో నామోషీ ఏంలేదు మా ఇంట్లోపని నాకు బరువనీకాదు కాని కడగడం, పెట్టడం, సర్దడం—తరువాత కలిగిన అలసట తీర్చు కోవడంతో రోజంతా సరిపోతుంది వ్రాసు కోడానికి టైం మాత్రం మిగలదు పని మనుషులు దొరకడం కష్టమైన ఈకాలంలో నేను పనిమనిషిని చాలా అపురూపంగా చూడడం నేర్చుకున్నాను ఏమంటే ఎక్కడ ఊడిపోతుందోనని అది ఎన్ని పొరపాట్లు చేసినా కిమ్మనకుండా భరిస్తాను అయినా ఒక్క పనిమనిషీ పట్టుకు నిల వడంలేదు? మనం పెట్టే తిండి, ఇచ్చే జీతం వాళ్ళ కంటికానడం లేదు మిల్లు పనికో, పొలం పనికో పోతే వాళ్ళకు నాలుగైదు రూపాయలు పడతాయి మన సద్ది అన్నాలూ, సద్ది పప్పులూ తినే ఖర్మే మిటి వాళ్ళకు? వారం రోజులక్రితం పని మనిషి మానేసింది ఎంత ప్రయత్నించినా మరో పనిమనిషి దొరక్క నాకు చాలా అవస్థగా వుంది "

ఇక నన్నేం మాట్లాడ నీయలేదు వాళ్ళు అవమానంతో ముఖాలు నల్లబడి పోగా చివాలున లేచారు

"చివరకు ఈసర్వెంటు ఉద్యోగమా నువ్వు మాకిచ్చేది"

"సర్వెంటు ఉద్యోగమే జీతం పాతిక ఒకపూట భోజనం మాతోపాటు టీ లు, టిఫిన్లూ "

"మీ టీలు, టిఫిన్లూలేక మేం ఇప్పుడు చచ్చిపోవడం లేదు"

నేను నవ్వాను "మీరు మా యింట్లో సర్వెంటుగా పని చేయక్కరలేదు కాని నా ఒక్క ప్రశ్నకు మీరు జవాబివ్వండి"

ప్రశ్నార్థకంగా చూశారు వాళ్ళు


"మీరే దేశంలో వున్నారు?"

"భారతదేశంలో"

"అదీ — స్వతంత్ర భారతదేశంలో ఈ స్వతంత్రం ఎవరు తెచ్చారు? గాంధీజీ ఎలాంటివారు? నిరంతరం శ్రమిస్తూనే వుండండి—ఆ శ్రమ ఎలాంటిదో మాత్రం చూడొద్దూ అని చెప్పేవారు చేసేవారు!"

"బాగుంది! గాంధీజీ తెచ్చిచ్చిన స్వతంత్రంలో బ్రతుకుతున్నామని ఆయన చెప్పాడని పాకీపని, పాచిపని చేసి బ్రతకాలా?"

"ఆయన అందరినీ పాకీపనిచేసి బ్రతకమనలేదు పాకీపని కూడా గౌరవంగా చూడడం నేర్చుకోమని చెప్పారు నిరుద్యోగం నిరుద్యోగమని మీరు ఎవరిమీదో విరుచుకు పడడంచూస్తే నాకు నవ్వు వస్తుంది మనదేశంలో ఎంత జనాభా వున్నా వాళ్ళకు సరిపోయిన పని వుండనే వుంది కాని, గౌరవప్రదమైన పనులే చేయాలన్న దృక్పథంతో చాలా మంది సోమరిపోతులై పోతున్నారు చదువుకు తగినపని చూచుకోవాలంటారేగానీ అవసరాన్ని బట్టి పని చూచుకోవాలను కోవడం లేదు మనదేశంలో సంపదా తక్కువ



లేదు దాన్ని పొందడానికి తగిన పరిశ్రమ చేయలేక దరిద్రులై పోతున్నారు తిండికి లేక మలమల మాడి చస్తారేగాని గౌరవ హీనం అనుకొన్న పనులు చస్తేచెయ్యరు ఆ లోపం మీలోనేపెట్టుకొని దానికి ఇంకెవరినో దేశాన్నో, దేశంలోని పెద్దమనుషుల్నో బాధ్యుల్ని చేయడం భావ్యం కాదు."

"ఈ ప్రపంచంలో అతి తేలికైన పనేదో నేను చెప్పనా, బాబీ?"

" " నేను ప్రశ్నార్థకంగా చూశాను విశ్వంకేసి

"అవతలి వాళ్ళకు మంచి మంచి మాటల్తో ఆకర్షణీయంగా ఉపన్యాసం ఇవ్వడం!"

ఇహ వాళ్ళతో మాట్లాడడం అనవసరమనిపించి నేను లోపలికి వచ్చేసి నాపని చూసుకో సాగాను